ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

పెద్దమ్మతల్లి యూత్ మండపంలో బాల త్రిపురసుందరిదేవి అలంకరణలో అమ్మవారు

- బాలత్రిపురదేవి అలంకరణతో అమ్మవారు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

కల్వకుర్తి, అక్టోబర్ 15 : దసరా ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం దేవీ నవరాత్రోత్సవాలు కనుల పండువగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్న ఉత్సవాలలో భాగంగా తొలిరోజు వాసవీమాత బాలత్రిపుర సుందరీదేవి అలంకణతో భక్తులకు దర్శనమిచ్చింది. ఉత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభించారు. వేకువజామునే అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపారు. వాసవీమాతను బాలత్రిపురదేవి అలంకరణతో అలంకరించారు.అంతకుముందు 108 కళాశాలతో అమ్మవారికి ఊరేగింపు నిర్వహించారు. గోసేవ, సామూహిక కుంకుమార్చనలతో పాటు ఆలయ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేశ్‌బాబు దంపతులు, శ్రీధర్ దంపతులు పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అశోక్, రఘు, శ్రీనివాస్, కోటేశ్వర్‌తోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రారంభమైన దేవీశరన్నవ రాత్రులు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 15 : కల్వకుర్తి మండలంలోని మార్చాల, తర్నికల్, కుర్మిద్ద, జీడిపల్లి, గుండూర్, లింగసానిపల్లి గ్రామాలతోపాటు ఆయా గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవ మండలీల ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం మొదటి రోజు అమ్మవారు

అమ్మవారి దీక్షలను స్వీకరించిన భక్తులు

దీక్షలను స్వీకరించిన స్వాములు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్15 : మండలంలోని మార్చాలలో భవానీమాత యువసేన భక్త బృందం సభ్యులు దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం అమ్మవారి(భవానీమాత) దీక్షలను స్వీకరించారు. దసరా ఉత్సవాల సందర్భంగా గ్రామంలో భవానీ మాత ఉత్సవాలను నిర్వహించేందుకు గానూ స్వాములు కల్వకుర్తి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆలయ అర్చకుడి సమక్షంలో అమ్మవారి దీక్షలను చేపట్టారు. నవరాత్రులతోపాటు అమ్మవారికి పూజలు చేసి నవరాత్రుల అనంతరం మాలవిరమణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బాల త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. నవరాత్రి సందర్భంగా ఆయా గ్రామాల్లో భక్తులు అమ్మవారి దీక్షలను స్వీకరించారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌లో పెద్దమ్మతల్లి యూత్ సభ్యులు ప్రతిష్ఠించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

వెల్దండ, అక్టోబర్ 15 : మండలకేంద్రంలోని బుదార్‌పేట ఆంజనేయ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రతిష్ఠించి మొదటి రోజు అమ్మవారిని బాలత్రిపుర సుందరదేవీ అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, పూరి వజ్రలింగం, పూరి రమేశ్, కుమారస్వామి, పాలది సంతోష్, సైదులు, కిరణ్, మహిళలు పాల్గొన్నారు.

కొలువుదీరిన అమ్మవారు

చారకొండ, అక్టోబర్ 15 : శరన్నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు జూపల్లి తదితర గ్రామాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశారు. ఆదివారం మండపాల్లో దుర్గామాత అమ్మవారుని ప్రతిష్ఠించారు. ఉత్సవ కమిటీ సభ్యులు తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. మహిళలు కోలాటాలు, బతుకమ్మ, నృత్యాలు ఆటాపాటలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

పూజలందుకుంటున్న అమ్మవారు

ఊర్కొండ, అక్టోబర్ 15 : దేవీశరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని బొమ్మరాజుపల్లి, రాచాలపల్లి, జకినాలపల్లి, మాధారం, ఊర్కొండపేట గ్రామాల్లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి వేళలో అమ్మవారి మండపాల వద్ద వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

వెల్దండలో ఆంజనేయ స్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

బొమ్మరాజుపల్లిలో అమ్మవారి మండపం వద్ద భక్తుల సందడి

నేడు వంగూరు, చారకొండమండలాల బీఆర్ఎస్‌కార్యకర్తల సమావేశం

వంగూరు, అక్టోబర్ 15 : అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విప్ గువ్వల బాలరాజు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫారం అందుకొని నేడు అచ్చంపేటకు వస్తున్న సందర్భంగా వంగూరు మండలంలో ఘనంగా స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం మండలకేంద్రంలో వంగూరు, చారగొండ మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం చౌరస్తా నుంచి వీహెచ్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి రెండు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

కబడ్డీ పరిశీలకుడిగా యాదయ్యగౌడ్ ఎంపిక

యాదయ్యగౌడ్

ఊర్కొండ, అక్టోబర్ 15 : మండలంలోని ఊర్కొండ పేట జెడ్పీహెచ్ఎస్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న యాదయ్యగౌడ్‌ను సంగారెడ్డి జిల్లా సదాశివపేట సేంట్‌మేరిస్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపీయన్ షిప్ పోటీల కబడ్డీ పరిశీలకుడిగా నియమించారు. ఈ పోటీలు 17నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యాదయ్యగౌడ్ మాట్లాడుతూ కబడ్డీ పరిశీలకుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ రాంరెడ్డి, నాగర్‌కర్నూల్ కబడ్డీ క్లబ్ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదలపై వెల్దండలో కార్యకర్తల సంబురాలు

బీఆర్ఎస్ కార్యకర్తల సంబురాలు

- జైపాల్‌యాదవ్‌కు బీఫాం ఇవ్వడంపై హర్షం

వెల్దండ, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయడంతో వెల్దండ మండల కేంద్రంలో కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. సీఎం కేసీఆర్ ఎప్పటికీ పేదల పక్షమే అని, బడుగు బలమీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే ఎకైక సీఎం కేసీఆర్ అన్నారు. అదేవిధంగా కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా జైపాల్‌యాదవ్‌కు బీఫాం ఇవ్వడంపై కూడా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగయ్య, ఎంఎస్‌గౌడ్, దేవేందర్, వెంకటయ్య, శ్రీను, జగదీశ్, బాలరాజు, బాలకృష్ణ, సామేల్ తదితరులు ఉన్నారు.

గువ్వలకు బీఫాం అందజేయడంపై హర్షం

వంగూరులో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొంటున్న నాయకులు

వంగూరు, అక్టోబర్ 15 : రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోతోపాటు అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా గువ్వల బాలరాజుకు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫారం అందించినందుకు గానూ ఆదివారం వంగూరులో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, జెడ్పీ కోఆప్షన్ హామీద్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అంజి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్‌తో పాటు నాయకులు రాజరం గారావు, హరినాథ్, ఎల్లాగౌడ్, రాజేందర్‌రెడ్డి, దేవా, జంగయ్య, కృష్ణ, మల్లేశ్, సాయిలు తదితరులు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

వెల్దండ, అక్టోబర్ 15 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఆదివారం మహిళలు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలను బతుకమ్మగా పేర్చి బతుకమ్మ ఆడారు. అదే విధంగా చిన్నారులు ఆటాపాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంతిరెడ్డిపల్లిలో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న మహిళలు